



# లేడీస్ క్లబ్బు


**రంగధామ్**

నేను జీవితంలో చేసిన పొరపాటు ఏమిటంటే— కమలని పెళ్ళాడడం! నే నిలాగ అనగానే మీరు ఆశ్చర్యపోవచ్చు. 'ఏమిటీ వైపరీత్యం, ఇతని తాలూకా ఉత్తమాంగం రిపేరుకి పంపించాలా ఏమిటి?' అని మీరు ప్రశ్నించుకోవచ్చు. ఒక్క మీరేకాదు, నన్ను ఎరుగున్నవాళ్లంతా, నా జీవితంలో నే చేసిన మంచిపనల్లా కమలని పెళ్ళాడడమేనూ అంటారు. మొదట్లో నేనూ అలాగే అనుకున్నాను.

నిజమే! నేను కమలకోసం ఎంత తాపత్రయ పడ్డానో, ఎన్ని ప్రేమలేఖలు రాశానో, ఎన్నెన్ని అద్భుత కార్యాలు చెయ్యడంకోసం ప్రయత్నించానో ఆమె దృష్టి నాకర్షించడంకోసం బట్టలు ఎంత నీటుగా వేశేవాణ్ణో, జోళ్లకు మామూలు పాలిష్ చాలదని ఖ్యాన్‌పాలిష్‌చేసి, మెరుస్తూన్న జోళ్లతో ఎలా తిరిగేవాణ్ణో, టెన్నిస్ ఆడుతున్నప్పుడు ప్రేక్షకులలో ఆమెగనకవుంటే ఎంత స్టైలిష్‌గా ఆడేవాణ్ణో తెలిసినవాళ్లెవరూ నాతో ఏకీభవించరు ఆమెకు నేను రాసిన ప్రేమలేఖల్లో—అందమైన కొటేషన్సు చేర్చడంకోసం లైబ్రరీఅంతా గాలించి, మంచి కొటేషన్లు సంపాదించి, తాజాగా అందించి పెట్టేవాండే నా మిత్రబృందమంతా ఆ ప్రేమలేఖల రాసినందుకు నే నిప్పుడు విచారిస్తున్నానని తెలిస్తే అమాంతం మూర్ఛపోతారు. లేదా మూర్ఛపోబోతున్నట్లు నటించి, కాఫీ కావాలని సైగచేస్తూ, హీనస్వరంతో అడుగుతారు. అయినాసరే నే నన దల్చుకున్నదేదో అని తీరతాను కమల చాలా అందమైనదే. ఆమె కన్నులలో వెల్లివిరిసే వెన్నెలల, నా మనస్సును చల్లని స్పర్శతో వశపరచుకున్నాయి. ఆమె చిరునవ్వులకాంతి నా కొక నూతన ప్రపంచాన్ని చూబిస్తుంది. ఆమె నునుపైన బుగ్గల లేతదనం జీవితానికి ఒక నూతనమార్గం తోపింపచేస్తుంది. ఆమె సాన్నిహిత్యం నాలో విద్యుచ్ఛక్తిని ప్రవహింపచేస్తుంది. ఆమె పుట్టింటికి వెళ్ళిందంటే, నేను సహారా ఎడారిలో నివసిస్తున్నట్లూ, హిమాలయాలు నన్ను పిలుస్తున్నట్లూ బాధపడతాను. అప్పుడు నాకు ప్రియమిత్రుడు పోస్టుమాన్ మాత్రమే. ఆమెకు కోపంవస్తే, రష్యా అమెరికాలమధ్య రాకెట్ల యుద్ధం ప్రారంభమై 'అయిపోయింది. ఇంక లాభం లేదు. కొద్ది నిముషాల్లో ప్రళయం ఈ భూమిని భస్మంచేసేస్తుంది' అనిపిస్తుంది ఆమెకు సంతోషం వస్తే—ఓసారి స్పేస్ షిప్పు ఎక్కి—అలా—అలా చంద్రుడి దగ్గరికి వెళ్ళి 'ఫరవాలేదులే సిగ్గుపడూ కూచోకు. కమల నీకన్నా అందమైనదైతేనేం? నువ్వూ అందంగానే ఉన్నావులే!' అని ఓదార్చి రాబుద్ధి వేస్తుంది.

కమలను నేను ప్రేమించానని ఒప్పుకుంటాను. అయినా నేను తొందరపడి పెళ్ళిచేసుకోవడం మట్టుకు పొరపాటనక తప్పదు. ఎందుకంటే, అందమయిన వస్తువు అన్నిటికీ భగవంతుడు ఏదో చిన్న లోపం పెడ్తాడుట—చిన్నప్పుడు నేను చదివిన 'గులాబీ ముళ్ళు' అన్న కథలో ఒక రచయిత స్పష్టంగా చెప్పాడు. అలాగే కమలకి, నన్నొక ప్రయోజకత్వం గల వ్యక్తిగా చెయ్యాలనే కాంక్ష, ఆశయం పట్టుకుంది. ఆమెదృష్టిలో నేను పట్టి మెరుగుపడ్డ మాణిక్యాన్ని. సానపట్టని వజ్రాన్ని! తగిన శిక్షణా, ప్రోత్సాహమూ ఇస్తే ఒక గొప్ప రాజకీయ నాయకుణ్ణో, సంఘ సంస్కర్తనో, పెద్ద రచయితనో అవవచ్చు. అందుకని ఆ శిక్షణనిచ్చే బాధ్యత, ఆమె తనపైన వేసుకుంది. ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే నా అనుభవాన్ని లోకానికి వెల్లడిచేస్తే మీరైనా జీవితంలో తప్పటడుగు వెయ్యకుండా ఉంటారని నా ఆశ! రేపొద్దున్న మీ శ్రీమతి వయ్యారంగా స్టైలులో ఇడ్లీతోబాటు చిరునవ్వును కోడానికి వడ్డిస్తూ—మిమ్మల్ని 'ఏమండీ, మీరు మా లేడీస్ క్లబ్బు వార్షికోత్సవానికి అధ్యక్షత వహించకూడదూ'

—56 పేజీ చూడండి




కర్జూ కాటూను ఔషధములకు ఒక టపునకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.





పిల్లల ప్రపంచములో
ఎల్లప్పుడు న్యూట్రైన్ అనే మాటే

Nutrine Sweets

న్యూట్రైన్ కన్‌ఫెక్షనరీ కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్


# లేడీస్ క్లబ్బు

9-వ పేజీ తరువాయి

అని అడిగినప్పుడు మీరు ఆమెకళ్లలో ఏవేవో లోకాలు ఊహించుకుంటూ, వెర్రి మరిచి "ఓ! తప్పకుండా!" అనేశారో—కొంప మునిగిందన్నమాటే! ఎందుకంటారా? అయితే ఇది వినండి. ముందే జాగ్రత్త పడండి.

అస లిదంతా ఎలా ప్రారంభమైందంటే, ఒక నాడు మేమిద్దరం సరదాగా ఏవో మాట్లాడుకుంటూ, ప్రమాదవశాత్తూ పుస్తకాల గురించి ఏదో విమర్శ చేసుకున్నాం. కొందరు పుస్తకాలు వెర్రిగా చదువుతారు—పాపం! వాళ్లకు ప్రపంచం సంగతి ఏమీ తెలియదన్నాను. కమల కా మాట నచ్చలేదు. పుస్తకాలు చదవడం చాలా మంచి అలవాటుట! పుస్తకాల్ని మనుషులు ఎలా ద్వేషిస్తారో తెలియదుట తనకి! అని ఇలా పుస్తకాలగురించి మాట్లాడుతూ నేనేం పుస్తకాలు చదివేనో చెప్పమంది. నేను ఏమీ చదవలేదనీ, చిన్నప్పుడెప్పుడో 'గులాబి ముళ్లు' అన్న కథ చదివాననీ నా ఉద్దేశంలో అది అంత బాగులేదనీ చెప్పాను. దాంతో కమల నా అజ్ఞానానికి విస్తుపోయి, మన తెలుగుసాహిత్యం ఎంత గొప్పదో, అందులో ఏ యే రచయితలు ఏ యే గ్రంథాలు రాశారో చెప్పసాగింది. అన్నట్టు చెప్పడం మరచాను. కమల తెలుగు లిటరేచర్ తో—ఆనర్సు—క్లాసులో పాసయింది. రెండుగంటలు తెలుగు సాహిత్య సింహావలోకనం చేశాక నేను వెంటనే కొన్ని పుస్తకాలు చదవాలని ఆర్డరు వేసింది.

ఆమె వరుసగా కొన్ని పుస్తకాలూ, పత్రికలూ నాకోసం తెచ్చి చదవమంటూండేది. ఆమెను సంతోష పరుద్దామనే ఉద్దేశంతో అవి చదివినట్లు నటిస్తూండేవాడిని. కాని, మనకి పుస్తకాలంటే చిన్నప్పటి నుంచీ ఆముదంతో సమానం. పరీక్షలముందు కళ్లు మూసుకుని ఏదో ఆముదం తాగినట్లు తాగేవాణ్ని. పరీక్షల తరువాత మరి వాటి ప్రసక్తి తెచ్చేవాణ్నేకాదు. అలాటి నాకు,కమల వరుసగా పుస్తకాలు తెచ్చివ్వడమేకాక, వాటిమీద నా అభిప్రాయాలు కూడా అడగడం మరీ ఘోరమనిపించేది. అయినా ఏం చేస్తాం........?

"ఎలాగుందండీ ఆ "రాగమయి" అన్న పుస్తకం" అని, గోముగా, ప్రేమగా అడిగేది. ఆమె అలా అడిగినప్పుడు ఎంతో అందంగా కన్పిస్తుంది.

"చాలా బాగుంది" అని అనేవాణ్ని. అంతటితో సంభాషణ ఆగిపోతే బాగుణ్ను. అబ్బే! మా కమల సంగతి మీ రెరుగరు.

"ఆ పుస్తకంలో మీకు నచ్చిన విషయమేమిటి?" అని ప్రశ్నార్థకంగా అడిగేది. నిజానికి ఆ పుస్తకం నేను చదవనేలేదు.

"ఆ......ఏముందీ. అసలు అలా రాయడం చాలా కష్టం. ఒకవేళ రాసినా, అచ్చొత్తించడం మరీ కష్టం. అచ్చొత్తించినా ఎవరైనా కొనడం చాలా కష్టం. ఒకవేళ కొన్నా......"

"చదవడం మరీ కష్టం! ఏం అంటేనా? అసలు మీరు చదవడం చాలా కష్టం అని ముందే నాకు తెలును. మీ కెప్పుడూ క్లబ్బూ, పేకాటా, టెన్నిసూ తప్ప, సాహిత్యం, కళా, కల్చర్ మొదలైన విషయాలు అక్కర్లేలేదు. పోనీలెండి. ఇవన్నీ చదవమని మీ సమయం వృథా చేస్తున్నాను. ఇంక వాటిగురించి అడగనులెండి" అని కోపంగా, బుంగమూతి పెట్టేది. ఆమె అలా మొహంపెట్టే ఇక నా అవస్థ ఎలా ఉంటుందో చూసుకోండి.

"కమలా, ప్లీజ్. నే చెప్పేది విను....." అని ఇంకా ఇంకా అదే ధోరణిలో—(ఆ ధోరణి మీకు తెలిసిందేగా) బతిమాలగా ఆమెకోపం తగ్గేది. కానీ, తప్పకుండా మళ్ళీ చదువుతాననీ, కల్చర్ అభివృద్ధిచేసుకోవాలని నాకు చాలా కుతూహలంగా ఉందనీ, అసలు 'ఆర్టు', నా 'హార్టు'మీద చెరగని ముద్ర వేసిందనీ, ఇలా ఎన్నో మాటలుచెప్పి, ఆమెను నవ్వించి, కవ్వించి, ఆమె కోపాన్ని కరగించేసరికి తాతలు దిగొచ్చేవారు. అంత శ్రమపడ్డాక ఆమె, "మీరు లెక్చర్లివ్వడానికి చాలా బాగా పనికొస్తారు" అని, చిరునవ్వు నవ్వుతూ, కన్నులు తమాషాగా తిప్పుతూ అంటూంటే, నాకు చాలా మధురంగా ఉండేది.

మధురంగా వుంది అనగానే ఎవరో ఒక రచయిత అన్నట్టు 'మధురమైన మనగీతికలన్నీమన విషాదభావాలు గూర్చి చెప్పేవే!' అన్న వాక్యం జ్ఞాపకమొస్తుంది. సరాగంలోంచి విషాదంలోకి ఎందుకు వెళ్లేనంటే— నా పని సరిగ్గా అలాగే జరిగింది!

ఒకనాడు కమల, "నిజంగానే మీరు లెక్చర్లిస్తే చాలా బావుంటుందండీ, ప్రయత్నించకూడదండీ" అంది.

"ప్రయత్నించవచ్చుగానీ, వినడానికి ఎవరూ ఉండరేమోనని నా భయం" అన్నాను.

"ఎందుకుండరూ! మీ పర్సనాలిటీ, మీ వాగ్ధాటీ, జనాన్ని ఇట్టే ఆకర్షించి నిలబెట్టగలవు" అంది కమల.

"ఆడియన్సు అల్లరిచేసి, చప్పట్లు కొట్టవచ్చు. పాత చెప్పుల షాపొకటి పెట్టుకోమని కొన్నిటిని సప్లై చెయ్యొచ్చు. ఇంకా......"

"ఏమీ చెయ్యరు. మీ రొక్కసారి లెక్చరిచ్చి చూడండి. మీ కాస్మొపాలిటన్ క్లబ్బులో అనేక మీటింగులు జరుగుతాయికదా, వాటిలో మీరు మాట్లాడకూడదూ?"

"అబ్బే! క్రిందటిసారి వార్షికోత్సవం జరిగినప్పుడు టెన్నిస్‌లో ప్రైజు తీసుకుందామని స్టేజి ఎక్కేసరికి, ఆ జనాన్నంతా చూసేసరికి కాళ్లు వణికాయి. లెక్చర్లివ్వడం సామాన్యవిషయం కాదు."

"ఫరవాలేదండీ. ఒక్కసారి ప్రయత్నించండి. మా లేడీస్ క్లబ్బు వార్షికోత్సవానికి అధ్యక్షులుగా ఎవర్ని పిలవాలా అని ఆలోచిస్తున్నాం. సెక్రటరీ సరళాదేవితో చెప్పి, మిమ్మల్ని పిలిపిస్తాను. ముందుగా తగిన జాగ్రత్తలన్నీ తీసుకున్నారంటే బ్రహ్మాండమైన లెక్చరివ్వచ్చు. అప్పుడు మీరు స్టేజిమీద లెక్చరిస్తూంటే ఆడియన్సులో కూచొని, మిమ్మల్ని


# సర్కార్స్ పాలిటెక్నిక్

మచిలీపట్నం

(స్థాపితం: 1956)

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు, సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్, శాఖలలో లోయర్ & హయ్యర్, గేడ్ కోర్సులు, సిటి అండ్ గిల్డ్స (లండన్) రేడియో సర్వీసింగ్ పరీక్షలకు శ్రేష్ఠమైన శిక్షణ ఇవ్వబడుచున్నది. కనీసార్హత ఎస్. ఎస్. ఎల్. సి. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి కేంద్ర, రాష్ట్ర ఇంజనీరింగ్ డిపార్టుమెంట్లలో మంచి ఉద్యోగములు గ్యారంటీగా దొరకగలవు. గొప్ప విద్యార్హతలు గల అనుభవశాలులైన ఇంజనీర్లచే నడిపించబడుతూ రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితములు, ఫస్టు క్లాసులు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ. వివరములకు 50 న. పైసలు పంపుతూ, ప్రిన్సిపాల్ కు వ్రాయండి.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎమ్.ఇ., ఎ.ఎమ్.ఐ.ఇ.,
ప్రిన్సిపాల్ (రి. సూపరింటెండింగ్ ఇంజనీరు)



హుషారైన పాపలకు
భేషైన చేనేత వస్త్రాలు



పిల్లలు తొడుగుకొనే ఉడుపులు—ఫ్రాక్‌లు, గౌనులు, షర్ట్‌లు, బుష్‌షర్ట్‌లు మున్నగువాటికి అందంగాను, పదరుగాను వుండేవి చేనేత వస్త్రాలకు మించినవి లేవు. అవి చిరకాలం మన్నికకలిగి వుండడమే గాక, చౌకగా లభ్యంకాగలవు కూడా.

చీరెలు, చోళీలు పట్టువిగాని నూలువిగాని పదరుగా వుండి, రంగుల వన్నెలీనుతూ, చూపరిని మురిపించేటట్టు వుండేవి దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి వచ్చినవి కలవు. కుటుంబంలోని వారి అందరికి కావలసినవాటిని ఏరుకొని తీసుకోవచ్చు.

ఈ క్రిందిచోట్లకూడా కలవు:
221, డాక్టర్ దాదాభాయ్ నౌరోజీ రోడ్, బొంబాయి-1
2, లిండ్‌సే స్ట్రీట్, కలకత్తా-16
9-ఎ, కానాట్ ప్లేస్, న్యూఢిల్లీ

హాండ్‌లూమ్ హౌస్
9, రతన్ బజార్, మద్రాసు-3
ఫోన్ : షోరూమ్ : 33405

హెడ్ ఆఫీసు :
ఆల్ ఇండియా హాండ్‌లూమ్ ఫాబ్రిక్స్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, బొంబాయి 1.

చూస్తూంటే నాకు చాలా సరదాగా ఉంటుంది."

"ఆ! ఆడవాళ్ల క్లబ్బులోనా......" అని నా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చగానే, ఆమె తన సలహా చాలా గొప్పదనే అభిప్రాయంతో "అవునండీ. అంతా పెద్దమనుష్యుల భార్యలూ, చదువూ, సంస్కారమూ కలిగిన స్త్రీ లవడంచేత మీ కేలాంటి ఇబ్బందీ ఉండదు. పైగా మీ భావాలన్నీ వాళ్ళు ఎంతో మెచ్చుకుంటారు. నిజంగా చాలా బాగుంటుంది. తప్పకుండా ఇస్తారుకదూ" అని నా గడ్డం పట్టుకుని ఆమె అడుగుతూంటే నాకు వచ్చివెలక్కాయ గొంతులో పడ్డట్టయింది.

"అసలు నాకు తీరికేది" అని అనబోతూంటే ఆమె "తక్కిన విషయాలన్నీ నేను చూసుకుంటానుగా. మీరు ఆవాళ సాయంకాలం ఒకగంటకైనా దానికోసం వ్యయపర్చాలి. ఒప్పుకుంటారుకదూ—ఊఁ కదూ" అని ఆమె నా కళ్లల్లోకి ఆశగా చూస్తూ, ఆతృతగా అడుగుతూంటే ఎలా కాదనడం?

భార్యల కోరికలు తీర్చడంకోసం ఘనమైన కార్యాలు చేసిన మహావీరులంతా జ్ఞాపకానికి వచ్చారు. కృష్ణుడు కాబోలు అదేదో పువ్వు ఎక్కడినుంచో తెచ్చాడు. అలాగే మరోపువ్వు మరోచోటునుంచి భీముడు తీసుకొచ్చి ఇచ్చాడు. కానీ వాళ్లెవ్వరైనా "లేడీస్ క్లబ్బు"లో ఉపన్యాసమివ్వమంటే ఏమనేవారో?—అది వేరే విషయం అనుకోండి. అసలు మా కమల ఏదైనా పువ్వు తీసుకురమ్మనిఉంటే, మూడు నిముషాల్లో తెచ్చివుండేవాణ్ణి. కానీ—ఈ అత్యంత క్లిష్టకార్యం సాధించడ మెలా?—అయినా తప్పదు! ఎందుకంటే కమల కళ్లల్లో ఆతృత, 'క్రిటికల్ పాయింటు' అందుకుంది. ఇప్పుడు కాదన్నానో!......ఎందుకులెండి!

"అలాగే!" అన్నా. వెంటనే ఆమె మొహంలో ఒక మాత్ర కాంతి ఉదయించింది. తరువాత, సాంఘిక సినిమాలో ప్రేమికులమధ్య నడిచే కొన్ని ఘట్టాలు మామధ్య నడిచాయి.

ఆవాళ సాయంకాలం క్లబ్బునుంచి వస్తూంటే, పరిస్థితి నే నూహించినంత అధ్వాన్నంగా లేదేమో ననిపించింది. ఎందుకంటే, 'తక్కిన విషయాలన్నీ' తనే చూసుకుంటానని కమల హామీ ఇచ్చింది. నే చేయవలసిన పనల్లా, ఆవాళ సాయంకాలం లెక్చరివ్వటమేనూ. కొంత చికాకుగావున్నా ఫరవాలేదనిపించింది.

ఇంటికి రాగానే, "అంతా సిద్ధమైపోయింది. సరళాదేవి చాలా సంతోషించింది. మా క్లబ్బులో మెంబర్లంతా మీ ఉపన్యాసంకోసం ఎదురు చూస్తున్నారు. మీ ఉపన్యాసం అద్భుతంగా ఉంటుందనుకొంటున్నారు. ఇక మీరు వెంటనే "ప్రిపరేషన్" ప్రారంభించండి" అని కమల ఉత్సాహంతో చెప్పేసింది.

"ఆ! 'ప్రిపరేషన్' కేముంది. నాలుగు పాయింట్లు చెప్పావంటే చాలు. ఎలాగో ఒక ఉపన్యాసం దంచేస్తా" అన్నా, అసలు ఉపన్యాసాలివ్వటం ఉగ్గుపాలతో అబ్బినట్లు.

"అసలు ఈ ఉపన్యాసం విజయవంతంగా జరగడానికి కావలసిన జాగ్రత్తలన్నీ నేను తీసుకుంటాను.

ప్రతివారం ఆంధ్ర దేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.


హాకీ ఆటల్లో ఆసక్తి కొందరికి...





కాని, ప్రతీవారికి ఆసక్తి



Parry's ప్యారీ

మిఠాయిల్లోనే

ఎందుకంటే అవి రుచికరమైనవి, ఆరోగ్యకరమైనవి

రుచి చూచారా
• సూపర్ బట్టర్ స్కాచ్
• లెమన్‌బార్లీ కోకోనట్సు
• కాఫీ టాఫీ

గమనించండి: ప్యారీస్ జోహో. కాదో (రేపరుమీద ఈ పేరుంటుంది)

తయారుచేయువారు: ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మదరాసు

JWT/PRS/320 Rev.



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన దర్శనమునుగురించీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీరు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1 4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతి చేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY.**

# లేడీస్ క్లబ్బు

మీరు నే చెప్పినదల్లా శ్రద్ధగా పాటిస్తే చాలు. వచ్చే ఆదివారమే మా వార్షికోత్సవం. ఆట్టే టైము లేదు. వెంటనే శ్రద్ధవహించాలి."

నేను చిన్న చిరునవ్వు నవ్వాను. అందులో చాలా అర్థం ఉంది. 'ఓసి అమాయకురాలా! ఎందు కనవసరంగా కంగారు పడతావ్! అన్నిటికీ నేనున్నాను!' అని చెప్పేనంత అర్థం ఉన్నా, ఆ చిరునవ్వు కమలమీద పనిచెయ్యలేదు. ఆమె నన్ను భోజనానికి లెమ్మని చెప్పి, తనగదిలోకి వెళ్ళిపోయింది.

తీరా భోజనందగ్గర కూర్చున్నాక, కమల తీసుకొంటున్న జాగ్రత్తలన్నీ తెలిసొచ్చాయి. 'ఇదేమిటి? మంచినీళ్ళు వేడిగా ఉన్నాయి?"

"ఇవాళనుంచి మీరు వేడి మంచినీళ్ళు త్రాగాలి. చన్నీళ్ళు త్రాగితే శైత్యంచేసి, గొంతుక మూసుకుపోతుంది" అంది కమల. నాకు కొంచెం కష్టంగా వున్నా, ఆమె చెప్పినదీ నిజమేననిపించింది.

"ఆవకాయ వెయ్యలేదేం?"

"ఆవకాయ వేడి చేస్తుంది. గొప్ప గొప్ప సంగీత విద్వాంసులు ఆవకాయ తినరు. అసలు వేడిచేసే పదార్థా లేవీ తినరు."

"నేను సంగీత విద్వాంసుణ్ణి కాదు!"

"అయితేనేం. మీరొక గొప్ప ఉపన్యాసకులు కాబోతున్నారు."

నాకు వళ్ళు మండింది. కాని కమలతో వాదించి లాభంలేదు. వేడి మంచినీళ్ళు తాగాల్సిందే, ఆవకాయ మానాల్సిందే. రెండు అతి దుర్గమ కార్యాలు ప్రేయసికోసం చెయ్యాల్సిందే. పాపం! వా డెవడో సప్తసముద్రాలూ దాటి, రాక్షసులని చంపి, ఏవేవో తంటాలు పడ్డాడు. వాడికన్నా నా పరిస్థితి నయమే ననిపించింది.

"మీరు రాత్రిళ్ళు ఎక్కువసేపు మేలుకోకూడదు. అలా మేలుకుంటే మీ ఆరోగ్యం చెడిపోతుంది. మీ ఆరోగ్యంలో ఏమాత్రం తేడా వచ్చినా ఆదివారం ప్రోగ్రాం తలక్రిందయిపోతుంది. అన్నట్టు మరచాను, రాత్రిళ్ళు మీరు ఓవల్టిన్ బదులు మిరియాల పొడి వేసిన వేడి పాలు త్రాగాలి. మిరియాలు గొంతుకకు మంచివి."

మై గాడ్! ఇది మూడో త్యాగం! నిముష నిముషానికీ నే చెయ్యవలసిన త్యాగాల 'లిస్టు' పెరిగిపోతోంది.


"చూడు కమలా! అసలు ఇన్ని జాగ్రత్తలు అవసరమంటావా?"

ఈసారి కమల చిరునవ్వు నవ్వింది. "తప్పకుండా! మా క్లబ్బు మహిళలంతా మీ ఉపన్యాసంకోసం ఎంత ఆతృతతో ఎదురు చూస్తున్నారో మీకు తెలియదు!" ఆమె గంభీరంగా మొహంపెట్టి చెప్తూంటే ఆమెకు నిరాశ కల్గించేశక్తి నాకు లేదని తెలిసింది.

మర్నాడు ప్రొద్దున్న ఫలహారంచేస్తూ, ఎదురుగా కమల తలలో పెట్టుకున్న గులాబీరేకుల్లో ఎర్రదనం పరిశీలిస్తున్నాను. ప్రకృతి గులాబీరేకుల్లో కొంతవరకే అందం, మృదుత్వం పెట్టగలిగిందిగాని, కమల చెక్కిళ్ళలో మిగిలిన సౌకుమార్యం అంతా పొందుపరచగలిగిందికదా అనుకున్నాను.

"మరొక ముఖ్యవిషయంలో మీ సహకారం

## రెక్స్ జెల్లీ




## కంటికింపైనది··మంచిరుచియైనది··చాలామంచిది!

ఇదిగో వళ్లరుచిగల ఫలహారము, దీనిని తయారుచేయుట ఎంతో సులభం. రెక్స్ జెల్లీ క్రిస్టల్సును వేడి నీటిలో కరిగించండి. తరువాత 1. పైంటు (20 ఔన్సులు) అగుటకు కావలసినంత చన్నీళ్లు కలపండి. దానిని ఒక అచ్చులోపోసి జెల్లీ గట్టిపడువరకూ మంచు గడ్డ మీద వుంచండి.

అది సులువుగా జీర్ణమయ్యే పుష్టికరమైన ప్రీతియగు ఇంటి ఫలహారము, కోలుకుంటున్న రోగులకు కూడా దివ్యమైనది.

రెక్స్ జెల్లీ క్రిస్టల్స్ 6 రుచులలో లభించుచున్నవి: రాస్ బెర్రీ, స్ట్రాబెర్రీ, లెమన్, పైనాపిల్, ఆరెంజ్, చెర్రీ.




కార్న్ ప్రొడక్ట్స్ కో. (ఇండియా) ప్రయివేట్ లి.

దక్షిణ భారతదేశంలో ఏజెంట్లు: ప్యారీ అండ్ కంపెనీ, లిమిటెడ్

గావాలి" అంది కమల, ఆమె కళ్ళలో ఒక అభ్యర్థన కనపరుస్తూ.

"ఏమిటది?" అన్నాను, ప్రకృతి కమలయందు చూపిన మరొక ప్రత్యేకతను ఆలోచిస్తూ. గులాబీకి ముళ్ళున్నాయి. కాని కమల అందంలో......

"మీ రీ నాలుగురోజులూ టెన్నిస్ మానెయ్యాలి. కారు డ్రైవింగ్ చెయ్యొద్దు. రెండూ ప్రమాదకరమైన పనులే. వాటిల్లో ఏదైనా దెబ్బ తగిలితే మీ ఉపన్యాసం నిల్చిపోవచ్చు...."

"అరె! మరి క్లబ్బుకు వెళ్తే టెన్నిస్ ఆడకుండా ఉండడం ఎలా? నా ఫ్రెండ్సంతా నవ్వరూ?"

"అందుకు ఒక అద్భుతమైన ఉపాయం ఆలోచించాను. మీ రీ నాలుగు రోజులూ క్లబ్బుకే వెళ్ళద్దు!"

ఇంతకన్నా విపరీత మేమైనా ఉంటుందా? ఈ ఉపన్యాసంకోసం నేను క్లబ్బు మానెయ్యాలట! ఒక్కసారి గట్టిగా అరుద్దామనిపించింది. హిందీ సినిమాల్లో హీరోలా గంతులేద్దామనిపించింది. ('అయ్యయ్యో!—నూక్కూ! నూక్కూ!) అనాలనిపించింది. అయినా కమలకళ్ళవైపు చూడగానే ఆమెకోరికను కాదనడం అంత మంచిపని అనిపించలేదు. 'నాకోసం సప్తసముద్రాలూ దాటలేవూ?' అని అడిగిన రాజకుమార్తెకు, రాజకుమారుడు 'అబ్బే! సముద్రం కాదుకదా, పైడుకాలువ కూడా దాటలేను' అని చెప్తే ఏం బావుంటుంది? రాజకుమార్తె సంగతెలావున్నా, ముందర 'ఆడియన్సు' వాడిని పట్టేస్తారు.

మర్నాటినుంచీ నాకొకటే ధ్యాస! ఈ మహిళా సమాజం హఠాత్తుగా కూలిపోకూడదూ! ఒక్క పిడుగు చాలు! భూకంపమైనా సరే! ఉహూ! ఏమీ జరగలేదు! వేణ్ణీళ్ళూ, చప్పటి మెతుకులూ, ఇంట్లో జైలు జీవితం, కమల రాసిచ్చిన ఉపన్యాసంతో కుస్తీ పట్టడంతో, నాల్రోజులూ గడిచిపోయాయి. ఒక్కసారిగా నాకు నెపోలియన్‌మీద జాలివుట్టింది. అదేదో ద్వీపంలో వాడెంత బాధపడ్డాడో! క్లబ్బు మానేసి, టెన్నిస్‌మానేసి, అంత బాధా నేనూ పడవలసి వచ్చిందికదా! నాబాధ ఎవరి కర్థం అవుతుంది? అద్దంలో నారూపం, రెండుగా చీలిపోయి (సినిమాలోలాగ) ఒకటి "నువ్వు నిన్ను వంచించుకుంటున్నావు. ఎందుకొచ్చిన బాధ ఇది? ఆ కాగితాలు చింపి పారెయ్. వీలున్న మెయిలెక్కేసి మద్రాసు వెళ్ళిపో. అర్జంటు పని ఉందని బుకాయించు' అని చెప్తుంటే మరొక రూపం 'నిన్ను నమ్మిన అనూయకురాలు, కమల్ని నువ్వు వంచిస్తావా? నీమీద ఎన్ని ఆశలు పెట్టుకుంది! ఎంత బాధపడుతోంది! హిందూధర్మం ప్రకారం నువ్వు ఎంత త్యాగంచేస్తే తప్పేముంది?' అని చెప్తున్న ట్లనిపించేది. చివరికి హిందూధర్మమే జయించేది. త్యాగం ఫలించేది.

ఆదివారం సాయంకాలం నీటుగా సూటేసుకొని నేనూ, గులాబిరంగు పట్టుచీరతో ముస్తాబై కమలా కారులో మహిళాసమాజానికి బయల్దేరాం.

"లేడీస్‌క్లబ్బు" చాలా అందంగా అలంకరించారు రంగు కాగితాల తోరణాలతో. మేము కారు దిగగానే సెక్రటరీ సరళాదేవివచ్చి మమ్మల్ని ఆహ్వానించి మీటింగుకు కొద్దిగా వ్యవధి ఉందని, ఒక గదిలోకి తీసుకువెళ్ళి, కూచోబెట్టింది. అంతమంది ఆడవాళ్ళమధ్య కూచోవడం నా చికాకనిపించిందిగాని,లానా కష్టమంతా కొద్ది సేపట్లో తీరిపోతుందికదా అన్న ధైర్యంతో ఓపికపట్టాను. కమల తను ఒక స్నేహితురాల్ని కలుసుకోవాలని చెప్పి వెళ్ళింది. నేను ఒక్కణ్ణే కూచొని ఏవో మేగజైన్లు తిరగేస్తున్నాను.

"హల్లో భూషణ్!" అంటూ ఒక పాతికేళ్ళ యువతి గదిలోకి ప్రవేశించింది. బాగా లావెక్కినా, ఆ గుండ్రటి మొహం, ఆ పెద్దకళ్ళూ నాకు పరిచయమైనవే. ఆవి ఎవరో కాదు. "ప్రేమ్" నా కాలేజీ రోజుల్లో మిక్సెడ్ డబుల్సు పార్ట్నర్. పూర్తిపేరు ప్రమీల. ఆమెవెనకాల నలుగురు యువతీమణులు ప్రవేశించారు.

"హల్లో ప్రేమ్, ఎన్నాళ్ళయింది నువ్వు ఫారిన్ నుంచి వచ్చి?"

"రెండేళ్ళయింది. ఈ ఊళ్ళోనే ఉమెన్సు కాలేజీలో ప్రిన్సుపాలుగా ఉన్నాను. వీరంతా నా లెక్చరర్సు" అని తక్కిన యువతీమణుల్ని పరిచయం చేసింది. కొద్ది నిముషాలపాటు వెనకటిరోజులు గుర్తుకు తెచ్చుకున్నాం. ఇంతలో కమల వచ్చింది. నేను కమలను 'ప్రేమ్'కు పరిచయంచేశాను. "కమలా! 'ప్రేమ్' ఎంత పెంకెదనుకున్నావు! నాతోతప్ప మరెవరితోనూ పార్ట్నర్‌గా ఉండడానికిష్టపడేదికాదు. ఒకసారి ఏమయిందంటే 'డ్రా' లో నాకు లక్ష్మి పార్ట్నర్‌గానూ, ప్రేమ్‌కు ప్రసాద్ పార్ట్నరుగానూ పడ్డారు. ఇహ చూసుకో! ప్రేమ్ ఇంక తను ఆడనని కూచుంది. ఎంతమంది బతిమాలినా ఒప్పుకోలేదు. చివరికి ప్రిన్సిపాలుగారు 'డ్రా'మార్పించి ప్రేమ్‌ను నా పార్ట్నర్‌గా వేశాక ఆడింది" అన్నాను. అందరూ నవ్వారు. కమల, ప్రేమ్‌వంకా నావంకా పరీక్షగా చూస్తోంది. ప్రేమ్ కళ్ళన్నీ నామీదేఉన్నాయి.

"అంతలాగ కలిసి మెలిసి తిరిగినా, నేను కాలేజీ నుంచి బయటికి రాగానే నన్ను మర్చిపోయావుగా?" అంది ప్రేమ్ నవ్వుతూ.

"నేనేం మర్చిపోలేదు. ఇంగ్లండు వెళ్ళిపోయి, నువ్వే మమ్మల్నందర్నీ మర్చిపోయావు" అన్నాను. మళ్ళీ అంతా నవ్వారు. కమల నవ్వటంలేదు సరికదా, మొహం అదోకలా పెట్టింది.

"నేను లండన్‌లోఉండగా రెండుత్తరాలు నీపేర వ్రాశాను. వాటికి నువ్వు జవాబియ్యకపోయేసరికి, నీ అడ్రను మారిపోయుంటుందనుకుని మరి రాయలేదు" అంది ప్రమీల. నేను జవాబిద్దామనుకుంటూండగా సరళాదేవివచ్చి మీటింగు ప్రారంభమౌతోందని మమ్మల్ని తీసికెళ్ళింది.

ప్రార్థనా, సెక్రటరీ రిపోర్టూ, వగైరాలు జరిగాక, నా ఉపన్యాసం ప్రారంభించాను. నన్ను గురించి నేను పొగుడుకోకూడదుగాని—నా ఉపన్యాసం అద్భుతంగా ఉంది! చప్పట్లకు లెక్కేలేదు! మీటింగు ముగియగానే 'ప్రేమ్'తో సహా అరడజనుమంది ఆడవాళ్ళు నన్ను చుట్టుముట్టేసి, పొగడ్తలతో ఆకాశానికెత్తేశారు. 'ప్రేమ్' తమ కాలేజీ వార్షికోత్సవానికి నేనే అధ్యక్షత వహించాలని మరీ మరీ చెప్పింది.

కారులో ఇంటికి తిరిగివస్తూ, నా ప్రక్కన మౌనంగా కూర్చున్న కమలను "ఏం కమలా? ఎలా వుంది నా వాగ్ధోరణి?" అని అడిగాను.


"మీకు మాటలు చెప్పడం పుట్టుకతో అబ్బిన కళ!" అంది.


RATNAM'S N-OIL

(వైద్యశాస్త్రమే)

అంగసగములు ఒలిపోనతి తొంది, చిన్న దినమో తిరిగి యధాప్రకారం అం పూర్ణ సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) ముక్త పేటబిల్డింగ్స్, అజంపూరా మార్కెట్ దగ్గర, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)



## లేడీస్ క్లబ్బు

"ఏమిటనుకున్నావు మరి! నిజంగా మీ ఆడియన్సును చూస్తుంటే ముచ్చట వేస్తుంది. అసలు వాళ్ళ ప్రోత్సాహంతో మరింత బాగా మాట్లాడేకాను అనుకోకుండా! ఇంత మంచి ఆడియన్సును ఎక్కడా చూడలేదు. వాళ్ల కల్చరూ, వాళ్ల టేస్టూ"

"వాళ్ల బ్యూటీ, వాళ్ల ఎట్రాక్షనూ'— అందులో కొందరిలో మరీ కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది!"

కమల వ్యంగ్యంగా మాట్లాడుతోం దనిపించింది. అంతేకాకుండా ఆమెలో నిముషనిముషానికీ ఆవేశం హెచ్చుతున్నట్టు కనిపించింది. నేను, ఇల్లు చేరే వరకూ మౌనం వహించాను.

ఇంట్లో ప్రవేశించగానే, కమల విసురుగా వెళ్ళిపోబోతూంటే, నేనే ఆపి "కమలా! నా ఉపన్యాసం అంతా బాగుందని మెచ్చుకున్నారు. నీ అభిప్రాయమేమిటో చెప్పావుకాదు" అన్నాను.

"నే చెప్పడమెందుకూ? ప్రమీల చెప్పిందిగా!" అని, విసురుగా తన గదిలోకి వెళ్ళిపోయింది.

అప్పుడు నా కర్థమైంది. ప్రమీల మాటల్ని ఎవరైనా అపార్థంచేసుకుంటారని అంతవరకూ నాకు తోచలేదు. మూడేళ్ల దాంపత్యజీవితంలో ఇటువంటి సంఘటన నెదుర్కొనడం ఇదే మొదటి సారి. కమల చాలా తెలివైనదనుకున్నాను. కాని, ఆమెలో ఇంత అసూయ ఉందని నాకు తెలియదు. నిజమే! బహుశా అదంతా నామీద ప్రేమ కావచ్చు! కాని ఎలాగబ్బా, ఇలా అడుగడుక్కీ అనుమానించే వ్యక్తితో కాపురం చెయ్యడం? తనకోసం నేను ఇన్ని తిప్పలుపడి ఈ ఉపన్యాసమిస్తే, తను నా కిచ్చే ప్రతిఫలం ఇదీ! సరే! నాకూ ఆత్మగౌరవం ఉంది, నేనూ నిర్లక్ష్యంగా ఉండగలను. అయినా తప్పు నామీద ఉంచుకోదల్చుకోలేదు.

వెంటనే పెట్టె అడుగునవున్న ప్రేమ్ నాకు ఇచ్చిన ఫోటో బయటకు తీశాను. అది తీసుకొని, కమల గదిలోకి వెళ్లాను. టేబిలుమీద మొహం పెట్టుకొని కమల దుఃఖిస్తోంది. నేను మాట్లాడకుండా ఫోటో వెనక వైపున ప్రేమ్ రాసిన "నాకు ఈ ప్రపంచంలో అందరివద్దకన్నా ఎక్కువగా సోదర ఆత్మీయత లభించిన భూషణ్‌కు" అన్న వాక్యాలు కన్పించేట్టు, ఆమె తలప్రక్కన టేబిలుమీద ఫోటో పెట్టేసి బయటకు వచ్చేశాను.

వరండాలో నుల్చొని ఆకాశంవైపు చూశాను. చంద్రుడు ఒంటరిగా ఉన్నాడు. ప్రకృతి ప్రశాంతంగా ఉంది. నాకు ఏదో దిగులనిపించింది. కమలను ఎలా ఓదార్చాలా ? అని ఆలోచించాను. అసలు నేను అంత ప్రేమించిన వ్యక్తిని పెళ్ళి చేసుకోవటం పొరబా టనిపించింది. ఎందుకంటే ఆమె దిగులుగా వుంటే నేను బ్రతకలేననిపిస్తుంది. కాని ఆమె నెప్పుడూ దిగులులేకుండా ఎలా ఉంచడం?

నా భుజంమీద చల్లని మృదుహస్తస్పర్శతో వెనక్కి తిరిగాను. నా కమల! అప్పుడనిపించింది, కమల్ని పెళ్ళి చేసుకోవడం పొరబాటే—కాని, అందుకు చింతించ నవసరంలేదని. ★


ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
తప్పక చదవండి!






ఉత్సాహానికి
హుషారుకు
కారణం!
రాగోటైన్
ఈ పుష్టికరమైన ఆహార పానీయమును
మీరుకూడా పుచ్చుకొని యెల్లప్పుడు
ఉత్సాహంగా వుండండి!!
ఫైన్ కెమికల్ వర్క్సు
పి. బి. 71, మైసూరు-4






ఉపశమనకు ప్రత్యేకమైనది
కాంతర్‌డైన్
హెయిర్ ఆయిల్




బెంగాల్
కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు

మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
M/S ఆర్. ఎల్. గొండర్ & కో.,
89, బందర్ వీధి, మద్రాసు.

ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
M/S సత్యనారాయణ ఫార్మసీ.
కుమ్మరివీధి, విజయవాడ-1 & విజయనగరం